DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం 20-04-2026

## మేడారం లో మంత్రులు పొంగులేటి, సీతక్క పర్యటన

- గద్దెల పనులు నాణ్యతపై సమీక్ష
- కాంట్రాక్టర్లకు పనులు మెరుగ్గా చేయాలని ఆదేశం
- సమ్మక్క–సారలమ్మ దర్శనం చేసిన మంత్రులు
- పనులు త్వరగా పూర్తవాలని దేవతలకు మొక్కులు

7



# మా స్కూల్లో చేరండి

# అడ్మిషన్స్ ఓపేన్..

## మరి పిల్లల ప్రాణాలకు రక్షనేది...?




- మన్సూరాబాద్ బచ్పన్ స్కూల్ లో డేంజర్ బెల్స్...
- ప్రాణాలు పోతాయన్నా పట్టించుకోరా...
- చిన్నారుల ప్రాణాలను పణంగా పెట్టి చదువులు చెపుతున్న బచ్పన్ స్కూల్ యాజమాన్యం
- ముక్కుపచ్చలారని చిన్నారుల ప్రాణాలు వాళ్లకు లెక్కలేదా...?
- అధికారులు స్పందించరు..! ఆ పసిప్రాణాలకు రక్షనేది...?
- నివాస బిల్డింగ్ లో ప్రైమరీ స్కూల్ స్కూల్ ఎంత సేఫ్

అప్పటి వరకు తల్లి కొంగు పట్టుకొని వచ్చి... రాని... ముద్దు ముద్దు మాటలతో తిరిగిన చిన్నారులను వారి ఉన్నత భవిష్యత్ అందించాలానే ఆశతో తల్లిదండ్రులు కార్పొరేట్ స్కూల్ ను సెలక్ట్ చేసుకొని అందులో చేర్పించారు. కానీ వారు తమ బిడ్డలకు ఎంత సేఫ్టీ ఉంది... ఆ స్కూల్ బిల్డింగ్ లో వారికి రక్షణ ఎక్కడ... అని ఎందుకు ఆలోచించడం లేదో అర్థం కావడం లేదు. కానీ కార్పోరేట్ వ్యవస్థలో తమదైన ఓ గుర్తింపు తెచ్చుకున్న బచ్పన్ స్కూల్ యాజమాన్యం అయినా పసి ప్రాణాల మీద కనికరం లేకుండా వ్యవహరిస్తుంది.

ఎల్బీనగర్ (డి డి9 వార్త):

2




## రైతు భరోసా నిధుల విడుదలకు సిద్ధం



5

- మండలంలోని రైతులకు ఆహ్వానం
- మండల వ్యవసాయ శాఖ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో రైతు భరోసా 2వ విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

## చెరువులో గల్లంతైన విద్యార్థి హర్షవర్ధన్ మృతదేహం లభ్యం..



6

- విగతజీవిగా పడిఉన్న బిడ్డ మృతదేహాన్ని చూసి గుండెలవిసేలా రోదిస్తున్న తల్లిదండ్రులు..



# మా స్కూల్లో చేరండి అడ్మిషన్స్ ఓపెన్..

## మరి పిల్లల ప్రాణాలకు రక్షనేది...?

అప్పటి వరకు తల్లి కొంగు పట్టుకొని వచ్చి... రాని... ముద్దు ముద్దు మాటలతో తిరిగిన చిన్నారులను వారి ఉన్నత భవిష్యత్ అందించాలానే ఆశతో తల్లిదండ్రులు కార్పొరేట్ స్కూల్ ను సెలక్ట్ చేసుకొని అందులో చేర్పించారు. కానీ వారు తమ బిడ్డలకు ఎంత సేఫ్టీ ఉంది.. ఆ స్కూల్ బిల్డింగ్ లో వారికి రక్షణ ఎక్కడ... అని ఎందుకు ఆలోచించడం లేదో అర్థం కావడం లేదు. కానీ కార్పోరేట్ వ్యవస్థలో తమదైన ఓ గుర్తింపు తెచ్చుకున్న బచ్పన్ స్కూల్ యాజమాన్యం అయినా పసి ప్రాణాల మీద కనికరం లేకుండా వ్యవహరిస్తుంది. ఎల్బీనగర్ (డి డి9 వార్త):




- మన్సూరాబాద్ బచ్పన్ స్కూల్ లో డేంజర్ బెల్స్...
- ప్రాణాలు పోతాయన్నా పట్టించుకోరా...
- చిన్నారుల ప్రాణాలను పణంగా పెట్టి చదువులు చెపుతున్న బచ్పన్ స్కూల్ యాజమాన్యం
- ముక్కుపచ్చలారని చిన్నారుల< ప్రాణాలు వాళ్లకు లెక్కలేదా...?
- అధికారులు స్పందించరు..! ఆ పసిప్రాణాలకు రక్షనేది...?
- నివాస బిల్డింగ్ లో ప్రైమరీ స్కూల్ స్కూల్ ఎంత సేఫ్
- ఆ బిల్డింగ్ లో గ్యాస్ సిలిండర్స్, ఎలక్ట్రిక్ వస్తువులు...
- సేఫ్టీ లేని ఇలాంటి స్కూల్ కు పంపేందుకు తల్లిదండ్రులైన ఎందుకు ఆలోచించడం లేదు..






అడ్డగోలు ఫీజులు వసూల్ చేస్తూనే ఎలాంటి రక్షణ లేని ఆ భవనంలో స్కూల్ ను కొనసాగిస్తుంది.చిన్న చిన్న ప్రయివేట్ స్కూల్స్ వెంట పడి ఏ చిన్న అనుమతి లేకున్నా లొసుగులు వెతుకుతు సతాయిస్తూ ఆ స్కూల్స్ నడవకుండా ఇబ్బంది పెట్టే అధికారులకు మన్సూరాబాద్ లోని కార్పొరేట్ బచ్పన్ స్కూల్ లో పసిపిల్లల ప్రాణాలు లెక్కలేదా....ఈ కార్పొరేట్ బచ్పన్ స్కూల్ పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.కనీసం సరైన వసతులు లేకుండా ఒకరు నడిస్తే ఇంకొకరికి చోటు లేనంత మెట్లు అదే భవనంలోనే గ్యాస్ సిలిండర్స్ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను వాడుతూ కుటుంభాలు నివాసం ఉంటూ ప్రమాదకరంగా ఉన్నప్పటికీ.. ఎందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదు అని విమర్శలు వస్తున్నాయి.అంటే పోతే పోనియ్ మాకెందుకు మా పిల్లలు కాదుకదా అని అధికారుల తీరుపై స్థానికులు ఇతర విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి.ఏదైనా జరగకూడని ప్రమాదం జరిగితే కనీసం పరిగెత్తలేని పసి పిల్లలు చదువుతున్న ఈ స్కూల్ లో ఇలాంటి వసతులేనా ఉండేది.గ్యాస్ సిలిండర్ బ్లాస్ట్ అయితే,ఏదైనా ఎలక్ట్రికల్ వస్తువు షార్ట్ సర్క్యూట్ అయితే పిల్లల ప్రాణాలు ఏం కావాలి దానికి బాధ్యత ఎవరు వహిస్తారు.కంటితుడుపు చర్యగా వ్యవహరిస్తూ కనీస బాధ్యత లేకుండా ఓ వైపు జిహెచ్ఎంసి మరోవైపు విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తుంది ఇప్పటికైనా ఏదైనా పెను ప్రమాదం జరగకముందే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు పిల్లల కొందరు తల్లిదండ్రులు వేడుకొంటున్నారు.

# 90 క్రిమినల్ కేసులున్నా రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి ని చేసినప్పుడే రాజ్యాంగం పై మాట్లాడే ఆర్హత కోల్పోయిన రాహుల్ బాబా

- డా జాడి రామరాజు నేత

**డీ డీ 9 వార్త, ములుగు :**



ఏప్రిల్ 20 సోమవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ దేశం లోనే అత్యంత క్రిమినల్ కేసులు ఉన్న ముద్దాయి రేవంత్ రెడ్డి రాజ్యాంగం మరియు రాజ్యాంగం లో పొందపర్చిన హక్కులపై మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు. అదేవిదంగా 90 కేసులున్నా రేవంత్ రెడ్డి కె రాజ్యాంగం పై నమ్మకం లేక జైల్లో ఉండవలసిన రేవంత్ రెడ్డి బెయిల్ పై తీసుకొచ్చి ప్యాకేజీ లో ముఖ్యమంత్రి ని చేసిన రాహుల్ బాబా ఇతర రాష్ట్రాలలో ఉన్న ముఖ్యమంత్రులను ఒప్పించి మహిళ బిల్లులనుఅడ్డుకొని సాధించింది ఏమిలేదని అన్నారు అదేవిదంగా రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని అణిచి వెయ్యాలని ఉద్యమకారుల పై ఫైరింగ్ చేసినప్పుడు తెలంగాణ రాష్ట్రము ఆగలేదు భవిష్యత్ లో మహిళ లాలకు 33% రిజర్వేషన్ కల్పించి చట్ట సభలోకి మహిళల ను తీసుకెళ్లె భాధ్యత బీజేపీ పార్టీ తీసుకున్నది కాబట్టి ఇటువంటి రేవంత్ రెడ్లు ఎంత మంది వచ్చిన మహిళ బిల్లు ను సాధించి తిరుతమని అన్నారు. అదేవిదంగా రేవంత్ రెడ్డి కి రాజ్యాంగం పై నమ్మకం ఉండి ఉంటే పదివికి రాజీనామా చేసి జైల్లో ఉండే వాడని అన్నారు అదేవిదంగా సీఎం రేవంత్ రెడ్డి కి రాజ్యాంగం పై నమ్మకం లేక పోవడం వలనే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక దేవుళ్లపై ప్రమాణం చేస్తూన్నారని అన్నారు. అదేవిదంగా ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాజ్యాంగం పై నమ్మకం ఉంటే ముందు మీ ముఖ్యమంత్రి పై ఉన్నా క్రిమినల్ కేసుల్లో ముద్దాయిగా ఉన్నా రేవంత్ రెడ్డి తో రాజీనామా చేయించి రాజ్యాంగం గురించి మాట్లాడితే బాగుంటది అన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు ఇంటి చెవిటి వాడి ముందు శాంఖం వుది నట్లే అన్నారు ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు మేధావులు పత్రిక మిత్రులు అలోచించి అర్థం చేసుకోండి కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం ను 108సవర్ణాలు చేసింది కానీ బీజేపీ పార్టీ ఏ రోజు భారత దేశ ప్రజల కోసం చేస్తున్నా సవరణ కు దేశ ప్రయోజనం కోసం మద్దతుగా ఉన్నా పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు కానీ నాటి నుండి నేటి వరకు మహిళా లకి హక్కులు కల్పించాలంటే కాంగ్రెస్ పార్టీ నాటి నుండి నేటి వరకు మహిళా బిల్లులను వ్యతిరేకిస్తూనే ఉన్నదాని అన్నారు ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు మేధావులు మహిళ లు అలోచించి అర్థం చేసుకోండి దేశం లో కానీ రాష్ట్రం లో కానీ కాంగ్రెస్ పార్టీ ని భూస్థాపితం చేస్తే మాత్రమే మహిళ లకు న్యాయం జరుగుతుందని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా. జాడి రామరాజు నేత అన్నారు.

# నేడు ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పొలదుగు వెంకటకృష్ణ పిలుపు



**గోవిందరావుపేట, ఏప్రిల్ 19(డి డి 9 వార్త)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూపాలపల్లి పర్యటనను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు పొలదుగు వెంకట కృష్ణపిలుపునిచ్చారు. వెంకటకృష్ణ మాట్లాడుతూ

ఏప్రిల్ 20,(నేడు) సోమవారం ఉదయం 9 గంటలకు ముఖ్యమంత్రి భూపాలపల్లి జిల్లాకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ,మంత్రి సీతక్క, అలాగే ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ హాజరవుతారని పేర్కొన్నారు.

మండలంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు సౌకర్యంగా చేరుకునేలా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, గ్రామ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, యువజన, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అక్రిడిటేషన్ కార్డులపై అపోహలు వద్దు

- టి యు డబ్ల్యూ జె (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సతీష్, శ్యామ్

**భూపాలపల్లి ఏప్రిల్ 19 (డిడి 9 వార్త)**




అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియపై సాగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ కార్డులు అందుతాయని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీశ్,జిల్లా ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్ లు స్పష్టం చేశారు. ఆదివారం నాడు కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ గతంలో మాదిరిగానే జీవో 252 నిబంధనల ప్రకారం అందరికీ కార్డులు అందుతాయని తెలిపారు. చిన్న పత్రికలకు కార్డుల సంఖ్యను కుదిస్తారనే ప్రచారంలో వాస్తవం లేదని, ఈ విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ అంశాన్ని ఇప్పటికే మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, గతంతో పోలిస్తే ఈసారి అత్యంత పారదర్శకంగా కార్డుల జారీ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారని వెల్లడించారు. అర్హత కలిగిన జర్నలిస్టులు అందరూ ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జర్నలిస్టుల ప్రయోజనాలు కాపాడతామని సందర్భంగా భరోసా ఇచ్చారు.



# ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా బహిరంగ సభలా

- బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కిరణ్ గోల్ కొండ

**మహాదేవపూర్ ఏప్రిల్ 19 ( డిడి 9 వార్త )**

రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా బహిరంగ సభలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు, నాలుగు వందల ఇరవై హామీలను అమలు పరచకుండా ప్రజలను మోసం చేస్తూ యావత్ ప్రజానీకాన్ని ఆందోళనకు గురిచేస్తూ, ఇలాంటి మోసపూరితమైన హామీలను మేనిఫెస్టోలో పొందుపరిచిన నాటి మేనిఫెస్టో చైర్మన్ గా వ్యవహరించిన స్థానిక ఎమ్మెల్యే,మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆరు గ్యారెంటీ హామీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంకా ఎన్ని రోజులు ఇలాంటి మోసపూరితమైన మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తారని ప్రశ్నించారు. మోసపూరితమైన హామీలకు ఈ ప్రాంత ఎమ్మెల్యే, మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కారణమని దుయ్యబట్టారు. ఈ విలేకరుల సమావేశం లో బీఆరెస్ సూరారం గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల శివ, యువజన విభాగం అధ్యక్షుడు దేవులపల్లి కేశవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రత్న లచ్చిరెడ్డి , పంతంగి సాయి లు పాల్గొన్నారు

# అల్పాహారం పథకాన్ని వంట కార్మికులతో కాకుండా ఇతరత్రా ప్రైవేట్ సంస్థలతో నిర్వహించినట్లయితే అడ్డుకుంటాం

- అల్పాహారం పాత బిల్లులు పూర్తిగా విడుదల చేయాలి, ఏఐటీయూసీ

**డీ డీ 9 వార్త, ములుగు :**



తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ వాజేడు మండలం సమితి సమావేశం మేదారంలో అల్లి అమృత అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ వంట కార్మికులు 24 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకంలో వంట కార్మికులుగా సొంత డబ్బులు పెట్టుకొని వంటలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు అందిస్తూ ఆ బిల్లులు నెలల తరబడి పెండింగులు ఉన్న అలాగే కొనసాగుతూ నిర్వహిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టాలని అన్నారు. అలాగే అల్పాహారం పథకం 2023 24 సంవత్సరములు నిర్వహించిన బిల్లులు ఒక్కొక్క కార్మికురాలుకు లక్షకు తక్కువ కాకుండా బిల్లులు ఇప్పటి వరకు విడుదల చేయలేదు అన్నారు ఆ బిల్లులు పెండింగ్లో ఉండగానే ఈ సంవత్సరం జూన్ నుండి మళ్ళీ పథకం ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటించడం చూస్తుంటే ఇది కేవలం ఆర్భాటాలకు మాత్రమే తప్ప విద్యార్థులను మభ్యపెట్టడానికే అన్నారు. గతంలో పెండింగ్ విలువలు అన్ని వెంటనే విడుదల చేయాలి అలాగే అల్పాహారం పథకాన్ని ప్రస్తుతం ఉన్న వంట కార్మికులతో మాత్రమే నిర్వహించాలని అలా కాకుండా ఇతరత్రా ఏదైనా ఎన్జీవో సంస్థలతో నిర్వహించడానికి ప్రయత్నం చేస్తే రాష్ట్రంలో ఉన్న 54,200 మంది వంట కార్మికులం అడ్డుకుంటామని హెచ్చరించారు అలాగే ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూపాయలు పదివేల వేతనాలు వెంటనే చెల్లించాలని వంట సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు పాఠశాలను ప్రారంభించే వరకే ఇవన్నీ అమలు చేయాలని లేనియెడల పాఠశాలలు ప్రారంభం నుండి సమ్మెకు వెళ్లవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు అల్లి అమృత, టేకుల సంతోష్, నాగమణి, సమ్మక్క, నాగమణి, జయలక్ష్మి,శంకరమ్మ, అరుణ, సరిత, నర్సమ్మ, పార్వతి, సరోజన, బతుకమ్మ, రాధ, గంగ, కాంత, రమాదేవి,తిరుపతమ్మ, మల్లేశ్వరి, ప్రమీల, ఈశ్వరి, శాంత, నర్సమ్మ, సమ్మక్క, శాంత,తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కమ్యూనిటీ భవనం నూతనంగా నిర్మించాలి

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి ,స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు దనసరి.అనసూయ(సీతక్క)గారికి ములుగులోని ఎస్సీ కమ్యూనిటీ కాంప్లెక్స్ శిథిలవస్థలో ఉండగా, దానిని తొలగించి నూతన భవన నిర్మాణానికి నిధులను సాంక్షన్ చేయించగలరని నివేదికను అందించిన కాంగ్రెస్ దళిత నాయకులు

బోడ.రఘు,అర్షం.రఘు,బొచ్చు.సమ్మయ్య,బిట్ల.కొమురయ్య,ఇనుముల.సుధాకర్,కోగిల.రాంబాబు,గోగు.నర్సయ్య, కవ్వంపల్లి.సారయ్య,తప్పెట్ల. సంజీవ,కొండగొర్ల.శ్రీనివాస్,ఇనుముల.సుధాకర్,భూతుకూరి. రవి,రోంటాల.రవి,మాట్ల.కుమార్,ఎనగందుల.సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## అన్నారం లో చలివేంద్రం ప్రారంభం

**మహాదేవపూర్ ఏప్రిల్ 19 ( డిడి 9వార్త )**

మండలం లోని అన్నారం గ్రామపంచాయతీ బొడ్రాయి సమీపంలో ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని సర్పంచ్ ప్రభాకర్ ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సమ్మయ్య, వార్డ్ మెంబర్ నగునూరి మొండయ్య గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభను జయప్రదం చేయాలి

- **ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు: కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి**



**గోవిందరావుపేట,ఏప్రిల్ 19(డి డి 9 వార్త)**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూపాలపల్లి పర్యటనను విజయవంతం చేయాలని ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 20న సోమవారం ఉదయం 09:00 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూపాలపల్లి పర్యటనకు విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ పాల్గొననున్నారని చెప్పారు.పర్యటనకు వచ్చే ప్రజల సౌకర్యార్థం ప్రతి గ్రామం నుంచి బస్సుల ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐ ఎన్ టి యు సి , యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.సీఎం పర్యటన విజయవంతం కావడం ద్వారా ప్రాంత అభివృద్ధికి దోహదం అవుతుందని శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# డా. తాటికొండ రాజయ్య సమక్షంలో కార్యకర్తల సమావేశం – సర్పంచులకు సన్మానం

**జనగామ ,ఏప్రిల్ 19(డిడి 9వార్త ) బ్యూరో**



పార్టీ బలోపేతంపై నాయకులకు దిశానిర్దేశం లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని దీప్తి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రివర్యులు, స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి డా. తాటికొండ రాజయ్య హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయిలో కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆయన సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి నాయకుడు, కార్యకర్త కట్టుదిట్టంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన బూత్ లెవల్ ఏజెంట్లు (BLAలు), మండల ఇంచార్జి, కన్వీనర్, కోఆర్డినేటర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కార్మికుడు రాజలింగన్న

- **పక్షవాతం బాధితుడికి ఆర్థిక సహాయం – దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి**



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 19 (డిడి9 వార్త):**

సింగరేణి ఏరియా వర్క్‌షాప్‌కు చెందిన సీనియర్ కార్మికుడు డాక్టర్ బండారి రాజలింగన్న మానవత్వాన్ని చాటుకున్నారు. పక్షవాతం బారినపడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంబోదు కొమురయ్యకు రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. సింగరేణి కార్మిక ఉద్యమం, అరుణోదయ కళాబృందం ద్వారా ప్రజా చైతన్యంలో చురుకుగా పాల్గొన్న రాజలింగన్న, మలిదశ తెలంగాణ ఉద్యమంలో కూడా తన వంతు పాత్ర పోషించారు. కొమురయ్య ఆరోగ్య పరిస్థితి గురించి తెలిసిన వెంటనే స్పందించి సహాయం చేయడం విశేషం. జనగామ గ్రామానికి చెందిన కొమురయ్య సంవత్సరం క్రితం పక్షవాతం బారినపడి ఆపరేషన్ అనంతరం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాజలింగన్న వెంటనే సహాయం అందించారు. బాధిత కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని రాజలింగన్న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ రాజనర్స, సంబోదు లక్ష్మయ్య, మిట్టపల్లి కుమారస్వామి పాల్గొన్నారు. అనంతరం రాజలింగన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

# మీ కొడుకుకు జరిగినా కూడా చిన్న ఘటనే అంటారా పొంగులేటి గారూ..?

- **వై. సతీష్ రెడ్డి,రెడ్కో మాజీ చైర్మన్**

**డీ డీ 9 వార్త, ములుగు :**

మేడారంలో పూజారి కుమారుడి కాలు పోవడం చిన్న ఘటన అంటూ మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు ఆయన వ్యాఖ్యలపై మండిపడిన సతీష్ రెడ్డి మంత్రుల ధనదాహంతోనే పసివాడికాళ్లు పోయాయని మండిపాటు.. ఇప్పుడు చిన్న ఘటన అంటూ అహంకారం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం

మేడారం గద్దెల దగ్గర రాయి ఊడిపడి పూజారి కుమారుడు కాలు కోల్పోయిన ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు, రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి ఖండించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి తన అహంకారాన్ని చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్కారు నిర్లక్ష్యం, మంత్రుల అవినీతి వల్ల పూజారి కుమారుడు ఒక కాలు పూర్తిగా కోల్పోయి.. మరో కాలు విరిగిపోయి బెడ్ మీద ఉంటే.. అది చిన్న ఘటన అని మంత్రి పొంగులేటి పదే పదే మాట్లాడటం.. దుర్మార్గమన్నారు. కనీసం మానవత్వం కూడా లేకుండా మంత్రి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అదే మంత్రి పొంగులేటి కుమారుడు తప్పు చేశాడని.. నిజాయితీ గల ఒక అధికారి కేసు పెట్టే ఆయనను సస్పెండ్ చేయించారని.. మరి ఇక్కడ మంత్రుల అవినీతి వల్లే చిన్న బాబు కాళ్లు కోల్పోయాడని.. దానికి ఎవరిపై చర్యలు తీసుకోవాలని ప్రశ్నించారు. తప్పు చేసిన కొడుకు మీద కేసు పెడితే పెద్ద విషయం.. అదే ఏ పాపం తెలియని పసివాడి కాళ్లు పోతే మాత్రం అది చిన్న విషయమా అని ప్రశ్నించారు. మేడారంలో పూజారి కుమారుడికి జరిగినట్టే.. మంత్రి పొంగులేటి కుమారుడికి కూడా జరిగి ఉంటే ఇలాగే.. చిన్న ఘటన అని మాట్లాడేవారా అని ప్రశ్నించారు. జిల్లాకు వెళ్లిన మంత్రి కనీసం.. కాలు కోల్పోయిన ఆ పసివాడిని.. పూజారి కుటుంబాన్ని పరామర్శించకపోవడం దారుణమన్నారు. సర్కారు.. మంత్రుల అవినీతికి ఇంకెంతమందిని బలిచేసి.. మన్ను తిన్న పాములా ఉంటారని తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేక.. ఈ ముగ్గురి ధనదాహానికి ఓ పసివాడి జీవితం ఆగమయ్యిందని.. దాన్ని చిన్న విషయం అంటూ మాట్లాడి మంత్రి తన అహంకారాన్ని బయటపెట్టుకున్నారన్నారు. ఇప్పటికైనా.. ముగ్గురు మంత్రులు తాము తప్పు చేశామని.. తప్పుగా మాట్లాడామని.. చెంపలు వేసుకుని.. ఆ పూజారి కాళ్లపై పడి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తమ ధన దాహంతో వన దేవతలను సైతం మోసం చేసిన మంత్రులు.. అమ్మవార్ల గద్దెల దగ్గర పొర్లు దండాలు పెట్టినా తక్కువేనని సలహా ఇచ్చారు.

# ఎండల దెబ్బకు జనాలు విలవిల... చెట్ల నీడలో కోతుల కూల్ జీవితం!

**గోవిందరావుపేట, ఏప్రిల్ 19( డి డి 9 వార్త)**

ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. ఉదయం నుంచే మండే ఎండలతో బయటకు రావడం కూడా కష్టంగా మారింది. వేడిగాలులతో ప్రజలు నీడ కోసం తంటాలు పడుతున్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో ప్రకృతిలోని జంతువులు మాత్రం తమకంటూ మార్గాలు వెతుక్కుంటున్నాయి. మండలంలోని పలు ప్రాంతాల్లో కోతులు పచ్చని చెట్లపైకి ఎక్కి, కొమ్మల మధ్య చల్లని నీడలో సేదతీరుతూ కనిపిస్తున్నాయి. వేడిని తట్టుకోలేక చెట్లపై విశ్రాంతి తీసుకుంటున్న ఈ దృశ్యాలు ఆకట్టుకుంటున్నాయి.

ప్రకృతికి దగ్గరగా జీవించే జంతువులు వాతావరణానికి తగినట్లుగా ఎలా మారిపోతాయో ఈ ఘటన స్పష్టం చేస్తోంది. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.



# ఆర్జీ-1 ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నీ ముగింపు

- జీడీకే 11 ఇన్‌క్లైన్ 'ఏ' విజేత
- జీఎం లలిత్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 19 (డిడి9 వార్త):**
సింగరేణి ఆర్జీ1 ఏరియాలో కార్మికుల కోసం నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ సీజన్2 ఆదివారం ఘనంగా ముగిసింది. ఫిబ్రవరి 2 నుంచి ఏప్రిల్ 19 వరకు కొనసాగిన ఈ టోర్నీలో మొత్తం 16 జట్లు పాల్గొని 30 లీగ్ మ్యాచ్‌లు ఆడగా, ఫైనల్ మ్యాచ్ గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగింది. ఫైనల్‌లో జీడీకే 11 ఇన్‌క్లైన్ టీం 'ఏ' విజేతగా నిలవగా, జీడీకే 11 ఇన్‌క్లైన్ టీం 'బి' రన్నరస్‌గా నిలిచింది. విజేత జట్టుకు రూ.17,000 నగదు బహుమతి, ట్రోఫీని ఆర్జీ1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్‌లు అందజేశారు. రన్నరస్‌కు రూ.8,000 నగదు బహుమతి, ట్రోఫీ అందించారు. విజేతలు, రన్నర్స్ జట్లకు నాయిని శంకర్, గొడిశల నరేష్, రాజు లు అదనంగా రూ.5,000 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. టోర్నమెంట్ ట్రోఫీలకు మడ్డి ఎల్లా గౌడ్ స్పాన్సర్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో జీడీకే 11 ఇన్‌క్లైన్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్, డీజీఎం సివిల్ కెడీవీ వరప్రసాద్, సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు. టోర్నమెంట్ విజయవంతానికి కృషి చేసిన నిర్వాహకులు కళ్యాణ్, సంతోష్ రెడ్డి, సాయి ప్రకాష్, బాలు, వినయ్, రమేష్, కెనడి, సంతోష్‌లకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# 9వ రోజు దీక్షలో మహిళల ఆర్తనాదాలు

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 20:**
గోదావరిఖని మున్సిపల్ కార్యాలయం ప్రక్కన మంద కొమరమ్మ కాలనీ మరియు ఎమ్మార్పీఎస్ ల ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలు 9వ రోజుకు చేరుకోగా ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మహిళా నాయకురాలు అంబాల అర్చన మాట్లాడుతూ ఉండడానికి ఇల్లు లేక, తినడానికి తిండి లేక రోజువారి కూలి పై ఆధారపడి జీవించే మాకు ఇండ్ల కిరాయిలు కట్టలేక, పిల్లల్ని పోషించుకోలేక మా బ్రతుకులు సతమతమవుతున్నాయని కావున అధికారులు వెంటనే స్పందించి మాకు ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలని మాట్లాడుతూ డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో మంద రవికుమార్, రసపెల్లి రవికుమార్, కన్నూరి ధర్మేందర్, పల్లె బాపు మాదిగ, కాసిపేట సదానందం మాదిగ,కాజీపేట రాజయ్య, మైస రవీందర్, మడిపల్లి దశరథం, మారుమూల



కుమార్, మాతంగి కుమార్, కల్వల ప్రదీప్, అంబాల రాజ్ కుమార్, రెంటాల రాధా, కనకం సుగుణ, రామంచ సరోజన, మైస సారమ్మ, రెంటాల సుజాత, అడ్డూరి అంజలి, మలుగూరి ప్రతిభ, రాచర్ల రాజేశం, రెంటాల సుజాత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల విడుదలకు సిద్ధం – మండలంలోని రైతులకు ఆహ్వానం

- మండల వ్యవసాయ శాఖ

**గోవిందరావుపేట, ఏప్రిల్ 19( డి డి 9 వార్త)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో రైతు భరోసా 2వ విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమం ఏప్రిల్ 20, (నేడు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నూస్రాత్‌పల్లి గ్రామంలో జరగనుంది.



కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరై రైతులకు నిధులు విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన రైతులకు ప్రత్యేకంగా ఆహ్వానం పలుకుతూ, కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరుకావాలని అధికారులు కోరారు. రైతులు తప్పనిసరిగా ప్రత్యక్షంగా పాల్గొనాలని సూచించారు.

ప్రతి గ్రామపంచాయతీ నుండి రైతుల రవాణా సౌకర్యార్థం ఉదయం 10:00 గంటలకు బస్సులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గ్రామంలోని రైతులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అలాగే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు ఈ కార్యక్రమం రైతులకు మరింత ఆర్థిక స్థిరత్వం అందించే దిశగా కీలకమని పేర్కొన్నారు.

# చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు (నేడు)ఘనంగా నిర్వహించండి

**గోవిందరావుపేట, ఏప్రిల్ 19( డిడి9 వార్త)**
తెలుగుదేశం పార్టీ అధినేత, జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను ఏప్రిల్ 20న ఘనంగా నిర్వహించాలని ములుగు నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యానాల అనంతరెడ్డి పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా అనంత రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన మహానుభావుడిగా చంద్రబాబు నాయుడు సేవలను కొనియాడారు. ఆయన నాయకత్వంలో అనేక కుటుంబాలు విదేశాల్లో స్థిరపడి ఆర్థికంగా బలపడిన విషయాన్ని గుర్తుచేశారు.

జన్మదిన వేడుకల సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించడంతో పాటు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే దవాఖానాల్లో రోగులకు పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.



ములుగు జిల్లా మరియు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యానాల అనంతరెడ్డి విజ్ఞప్తి చేశారు.



# సర్పంచ్ సూర ప్రభుదాస్‌కు ఘన సన్మానం

- రాజ్యాంగ పుస్తక ప్రదానం – గ్రామంలో ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 19 (డిడి9 వార్త):**
పెద్దపెల్లి జిల్లా జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన సూర ప్రభుదాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు భారత రాజ్యాంగ పుస్తకాన్ని ప్రదానం చేసి శాలువాతో సత్కరించారు.

సర్పంచ్ ప్రభుదాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ ఫౌండేషన్ తరపున కుమ్మరికుంటలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్, కొప్పుల శ్రీధర్, కొంకటి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.



# షైన్ హై స్కూల్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

- ఉత్సాహభరితంగా కొనసాగిన విధ్యార్థుల నృత్యాలు

**బోనకల్,ఏప్రిల్19,(డీడీ9 వార్త):**
స్థానిక షైన్ హై స్కూల్ లోశనివారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బోనకల్ ఉప సర్పంచ్ బానోత్ కొండా,రావినూతల సర్పంచ్ బద్రునాయక్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు,తల్లిదండ్రులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు .ల్ , చి న్నారు ల నృత్య ప్రదర్శనలు వేశాధారణలు అందరిని ఆకట్టుకున్నాయి ,ఈ సందర్భంగా బోనకల్ ఉప సర్పంచ్ బానోత్ కొండా మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు షైన్ స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు ఎంతగానో కృషిచేస్తున్నారని అన్నారు,పోయిన సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో కూడా మంచి ఫలితాలు సాధించినందుకు యజమాన్యానికి,ఉపాధ్యాయులకి అభినందనలు తెలిపారు..ఇంకా భవిషత్తు లో కూడా మంచి రిజల్ట్స్ రావాలని, షైన్ హై స్కూల్ కి ఎప్పుడు తన సపోర్ట్ ఉంటుందని,ఏ సహాయం కావాలన్నా ముందు ఉంటానని హామీ ఇచ్చారు.. కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ మన షైన్ హై స్కూల్ ఎప్పుడు పిల్లల బంగారు భవిషత్తు కోసం బాటలు వేస్తుందని అన్నారు. విద్యార్థులకి నాణ్యమైన విద్య అందించడమే వారి లక్ష్యం అన్నారు,డైరెక్టర్ లాల్ మహమ్మద్ మాట్లాడుతూ మన షైన్ హై స్కూల్ మీద తల్లిదండ్రులు ఎప్పుడు వారి ఆదర అభిమానాలు చూపించారని,వారి ఆదరణ, ఆశీస్సులు ఎప్పుడు ఇలాగే ఉండాలని అన్నారు.. తల్లిదండ్రుల అండదండలు ఉంటే ఏదయినా సాధిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ షేక్ అన్సర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత,అడ్మినిస్ట్రేటర్ దేగల వేలాద్రి ,ఉపాధ్యాయులు,

విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా కాంపల్లి శ్రీనివాస్ నియామకం

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 20:**



తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల కాతం ఆదేశాల మేరకు గోదావరిఖని, ఎల్.బి నగర్ కు చెందిన కాంపెల్లి శ్రీనివాస్ గత 10 సం॥ల నుండి దళిత ఉద్యమాల్లో చురుకుగా పాల్గోంటున్నందున రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాకు అధ్యక్షుడిగా నియమిస్తూ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

మరియు పెద్దపల్లి జిల్లా ఇంఛార్జ్ అయిన కుక్క చంద్రమౌళి చేతుల మీదుగా నియామక పత్రాన్ని కాంపల్లి శ్రీనివాస్ అందజేయడం జరిగింది.అదే విధంగా నన్ను ఇట్టి పదవిలో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల కాంతం కి, కుక్క చంద్రమౌళి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారికి మరియు రాష్ట్ర నాయకత్వానికి, పెద్దపల్లి జిల్లా దళిత నాయకుల కు జై భీమ్ తో కృతజ్ఞతలు.

## ఘనంగా ఎమ్మార్పీస్ నాయకుని జన్మదిన వేడుకలు

**మహాదేవపూర్ ఏప్రిల్ 19 ( డిడి 9 వార్త )**



ఎంఆర్పీస్ నాయకుడు బెల్లంపల్లి సురేష్ జన్మదిన వేడుకలు ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు.

మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో. ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల సదానందం. ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేసి దళితుల పక్షాన బలమైన గొంతుకై నిలుస్తున్నారని . దళితుల సమస్యలపై పోరాటం చేస్తూ ముందుకు సాగుతున్న యువ నాయకునికి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. సామాజిక ఆసుపత్రిలో రోగులకు .పండ్లు బ్రెడ్, మజ్జిగ ప్యాకెట్లను అందించారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల నాయకుడు కన్నెబోయిన ఐలయ్య యాదవ్, బిసి నాయకులు సార్ల అనిల్, పిట్టల మధు, దళిత సంఘ నాయకులు ఆల్ ఇండియా అంబేద్కర్ సంగం రాష్ట్ర నాయకులు లింగాల రామయ్య, నల్లబూగ ధర్మయ్య., మంథని రవితేజ. చింతకుంట్ల రాము. చింతకుంట్ల సాయి. లింగాల సాగర్. లింగాల సుశాంత్. కొలుగూరి శ్రీకాంత్. కొలుగూరి సుమన్. చింతకుంట్ల కృష్ణ తుంగ పిండి శివ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్

**బోనకల్,ఏప్రిల్19,(డీడీ9 వార్త):**

బోనకల్ మండల కేంద్రంలో ఆదివారం మోదుగు ప్రసాద్మరియమ్మ దంపతుల కుమార్తె కళావతి వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు,ఈ శుభకార్యానికి స్థానిక సర్పంచ్ బానోత్ జ్యోతి - కొండ దంపతులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వధువు కుటుంబ సభ్యులను కలుసుకుని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీనివాస్ రాథోడ్, తెల్లూరి రమేష్,విజయ్ నారపోగు (టైగర్) తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో గల్లంతైన విద్యార్థి

# హర్షవర్ధన్ మృతదేహం లభ్యం..

- **విగతజీవిగా పడిఉన్న బిడ్డ మృతదేహాన్ని చూసి గుండెలవిసేలా రోదిస్తున్న తల్లిదండ్రులు..**
- **రేగులగండి చెరువు వద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలు లేకపోవడం వల్లనే ప్రమాదాలు..**
- **మణుగూరు ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.**

**మణుగూరు.ఏప్రిల్ 19 (డి డి 9వార్త)**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి ఏరియా, కూనవరం గ్రామ పంచాయతీ పరిధిలోని రేగుల గండి చెరువు నందు సంబంధిత అధికారులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టి ప్రజల విలువైన ప్రాణాలను రక్షించాలని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు రేగులగండి చెరువు లోకి ముగ్గురు విద్యార్థులు ఈతకు దిగడం, అందులో నక్క హర్ష వర్ధన్ అనే యువకుడు నీటిలో గల్లంతు అయి మృత్యువాత పడటం అత్యంత బాధాకరమైన ఘటన అని ఆయన తెలిపారు. సంఘటన జరిగిన సమయం నుంచి ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు, స్థానిక మండల రెవిన్యూ అధికారి అద్దంకి నరేష్, సిఐ నాగబాబు స్వయంగా రంగంలోకి దిగి గాలింపు చర్యలు విస్తృతంగా చేపట్టడం తో ఆదివారం సాయంత్రం కు బాలుడి ఆచూకీ లభించింది విగతజీవిగా పడి ఉన్న బాలుడి మృత దేహాన్ని చూసిన కన్న తల్లిదండ్రుల రోదన ఓదార్చే విధంగా లేకుండా పోయిందని ఉజ్వల భవిష్యత్తు ఉన్న బాలుడు ప్రమాదవశాత్తు నీటిలో దిగి చనిపోవడం తో తల్లి దండ్రుల కన్నీటి రోదనను ఆపడం ఎవరితరం కాలేదు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగానే బాలుడు ప్రమాదవ శాత్తు నీటిలో దిగి మునిగిపోవడం జరిగిందని ఆయన ఆరోపించారు.గ్రామ పంచాయతీ అధికారులు పూర్తి స్థాయిలో రేగులగండి చెరువు వద్ద భద్రత చర్యలు చేపట్టకపోవడం వల్ల ఈతకు వెళ్లిన అనేక మంది వ్యక్తులు మృత్యువాత పడుతున్నారని ఆయన ఆరోపించారు. రేగులగండి చెరువు పై పూర్తి స్థాయిలో అవగాహన లేని వారే అధిక సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రమాదాలు జరుగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయవలసిన గ్రామ పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహించడం మూలంగా చెరువు వద్ద ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు ప్రజలు కోల్పోతున్నారని ఆయన ఆరోపించారు. అటవీ ప్రాంతంలో ఉన్న రేగుల గండి చెరువు పై పర్యవేక్షణ ఇబ్బందిగా మారుతున్నందున గ్రామ పంచాయతీ అధికారులు ఇతర ప్రభుత్వ శాఖల సహాయ సహకారాలు తీసుకొని రేగుల గండి చెరువులో ఈతను నిషేధించే విధంగా కఠినమైన నిబంధనలు రూపొందించాలని ఆయన తెలిపారు.ఇప్పటి వరకు సింగరేణి పీవీ కాలనీ పరిసర ప్రాంతాల గ్రామాలకు చెందిన వారే అధికంగా రేగుల గండి చెరువుకు ఈతకు వెళ్లి ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు. చెరువు అధిక లోతును గుర్తించి లోతు ప్రదేశాల్లో ఫెన్సింగ్ వేయకపోవడం అధికారుల నిరక్ష్యానికి అద్దం పడుతుందని ఆయన తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడే హడావుడి చేసే అధికారులు ఆ తర్వాత చేతులు దులుపుకుంటున్నారని ఆయన తెలియచేశారు. చెరువు లోతు ప్రమాదంగా ఉన్న ప్రదేశాలను గుర్తించి అటుగా ఎవ్వరూ వెళ్లకుండా తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలలో పెద్ద పెద్ద అక్షరాలతో హెచ్చరిక బోర్డు లు చెరువు మధ్యలో ఏర్పాటు చేయాలని తెలిపారు.రాత్రి సమయాల్లోకూడా కనపడే విధంగా హెచ్చరిక రిప్లెక్టెడ్ బోర్డు లు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు.పండుగలు వారాంతపు సెలవులు, వేసవి సెలవులలో అదనపు పర్యవేక్షణ చెరువు పై ఉండే విధంగా గ్రామ పంచాయతీ వారు పోలీస్ శాఖ,అటవీ శాఖ, రెవిన్యూ శాఖ, సింగరేణి యాజమాన్య సహాయ సహకారాలు తీసుకొని భద్రతాపరమైన చర్యలు చేపట్టాలని, కఠినతర నిబంధనలు రూపొందించాలని తెలిపారు.కూనవరం పంచాయతీ పరిధిలో ఉన్న రేగుల గండి చెరువు లోతైనదని, అందులో దిగడం ప్రాణాలకు ప్రమాదం అని, దాని అవశ్యకతను వివరిస్తూ గ్రామ ప్రధాన కూడలిలో అవగాహన బోర్డులు ఏర్పాటు చేయాలని చెరువు పై అవగాహన విస్తృతంగా కల్పించినప్పుడే ప్రాణ నష్టం జరుగకుండా కాపాడవచ్చని ఆయన తెలిపారు.



## హిందూ సంఘాల నేతల జోలికొస్తే ఊరుకునేది లేదు

**మంగపేట ఏప్రిల్ 19 డీడీ 9 వార్త**



హిందూ ధర్మ పరిరక్షణ కోసం స్వచ్ఛందంగా పనిచేస్తున్న హిందూ సంఘాల నాయకులు, కార్యకర్తల జోలికొస్తే ఊరుకునేది లేదని శివసత్తుల సంఘం ములుగు జిల్లా ఇన్చార్జ్ మానుపల్లి వేణు స్వామి తీవ్ర హెచ్చరిక చేశారు. సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ధార్మిక చైతన్యం కల్పిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని బెదిరింపులకు దిగడం ఖండనీయమని అన్నారు.

రాష్ట్రీయ శివాజీ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు తాడోజు శ్రీనివాస చారిపై ఆంధ్రప్రదేశ్‌కు చెందిన క్రైస్తవ మతానికి చెందిన స్టీఫెన్ అనే వ్యక్తి ఫేస్‌బుక్ మెసెంజర్ ద్వారా దుర్భాషలాడుతూ, చంపుతానని బెదిరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియా వేదికగా అసభ్య పదజాలంతో బెదిరింపులు చేయడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న నాయకులను లక్ష్యంగా చేసుకుని మానసికంగా వేధించడం, బెదిరింపులకు పాల్పడడం సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుందని అన్నారు. ఇలాంటి చర్యలను ఏ మాత్రం సహించబోమని స్పష్టం చేశారు.

స్వచ్ఛందంగా సేవ చేస్తున్న హిందూ సంఘాలపై దాడులు, బెదిరింపులు పెరిగితే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. మత సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఫేస్‌బుక్ ద్వారా బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మానుపల్లి వేణు స్వామి డిమాండ్ చేశారు. హిందూ సంఘాల కార్యకర్తల భద్రతకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని కోరారు.



## క్రీడలు ఉల్లాసం ఉత్సాహం గ్రామాలమధ్య ఐక్యత పెంచు ను..!!

- **రెండురోజుల పాటిసాగిన క్రీడొ త్సవాలు,,,**
- **భూపతిపురంలో కారుకొండ సడాలమ్మ జాతర పురస్కరించుకుని,,,**
- **తుడుదెబ్బ రాష్టప్రసిడెంటు స్తానిక యుత్ అద్వర్యంలో,,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త ఎఫ్రిల్ 19**

మండలంలోని భూపతిపురం లో కారుకొండ సడాలమ్మ దేవతపండును నిర్వహించారు చివరిరోజున భూపతిపురంలో వాలీబాల్ క్రీడొత్సవాన్ని నిర్వహించారు, తుడుందెబ్బ రాష్టప్రసిడెంట్ మహిపతి అరుణ్ కుమార్ ,,సంతోష్ కుమార్ ప్రోత్సహించారుయూత్ ఆద్వ ర్యంలో ఈక్రీడలు నిర్వహించారు,రెండురోజుల పాటు నిర్వహించిన ఈక్రీడల్లో మొదటి బహుమతిని గెలుపొందిచిరుమల్ల టీమ్ కు కాంగ్రేసుపార్టిరాష్టకార్యదర్సికుంజసూర్య 20,000 అందించారు ,రెండొబహుమతి గెలుపొందిన చింతకుంట టీమ్ కు కాంగ్రేసుపార్టిజిల్లాకార్యదర్సి ఇర్పసునీల్ దొర 15000 అందజేశారు రెండొబహుమతిని కాటాపూర్ సర్పంచు దిడ్డిమొహన్ రావు 15000 అందజేశారు,,ఈ కార్యక్రమంలో ఉపహర్పంచు పాలకుర్తి బాబు మాజి ఎంపిటీసి ముంద్రాతిరాజమౌళి, దానుకనర్సింగరావు మాజిసర్పంచు మేడిశెట్టినర్సింహయ్య, సయ్య ద్ హుస్సేన్, గండుబిక్షపతి,, గంగెల్లివిజయ్ కుమార్,,మహిపతివిజయ్,,అనిల్ మబ్బువీన్ ,గ్రామపెద్దలు,





# మేడారం లో మంత్రులు పొంగులేటి, సీతక్క పర్యటన

- గద్దెల పనులు నాణ్యతపై సమీక్ష
- కాంట్రాక్టర్లకు పనులు మెరుగ్గా చేయాలని ఆదేశం
- సమ్మక్క–సారలమ్మ దర్శనం చేసిన మంత్రులు
- పనులు త్వరగా పూర్తవాలని దేవతలకు మొక్కులు
- మేడారం అభివృద్ధికి శాశ్వత పనులు ప్రభుత్వం చేపట్టింది అని వెల్లడి
- నిధుల వినియోగంలో పారదర్శకతపై దృష్టి
- భక్తులకు సౌకర్యాలు కల్పించడం అధికారుల లక్ష్యం
- తాగునీరు, స్నానాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశం
- పూజారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ



- ఇప్పటికే ఉద్యోగం, ఆర్థిక సహాయం అందించామని వెల్లడి
- ప్రతి ప్రయాణికుడు జాగ్రత్తగా వాహనం నడపాలి హెల్మెట్ తప్పనిసరి అని సూచన

**ఏటూరు నాగారం క్రైమ్,ఏప్రిల్ 19,(డిడి9 వార్త):**

మేడారం లో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క పర్యటించి అభివృద్ధి పనులను సమీక్షించారు. గద్దెల పనులను పరిశీలిస్తూ నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కాంట్రాక్టర్లకు సూచించారు. జాతర ముగిసిందని నిర్లక్ష్యం చేయకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు.

సమ్మక్క-సారలమ్మ దేవతలను దర్శించుకున్న మంత్రులు, పనులు త్వరగా పూర్తవాలని మొక్కులు చెల్లించారు. పూజారి కుటుంబానికి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఉద్యోగం, ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.

మేడారాన్ని ప్రపంచ స్థాయి పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలని ముఖ్యమంత్రి దృఢ సంకల్పంతో ముందుకెళ్తున్నారని పేర్కొన్నారు.

భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం అధికారుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. తాగునీరు, స్నానాల కోసం నీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. భక్తులను సక్రమంగా చూసుకోవడం ద్వారా దేవతల ఆశీస్సులు లభిస్తాయని హితవు పలికారు.

ఆదివారం కావడంతో భారీగా భక్తులు మేడారం చేరుకున్నారు. గద్దెల వద్ద తీవ్ర రద్దీ నెలకొంది. జంపన్న వాగులో పుణ్యస్నానాలు చేసి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతూ సేవలు అందిస్తోంది.

ప్రతి ప్రయాణికుడు రోడ్లపై జాగ్రత్తగా వాహనం నడపాలని మంత్రులు సూచించారు. హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, పోలీసులు ఇచ్చే సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



# ఊపందుకున్న ఉపాధి హామీ పనులు

**చర్ల, ఏప్రిల్ 19 (డిడి 9 వార్త)**

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా గ్రామీణ ప్రాంతాల్లోని పేదరికాన్ని తగ్గించడానికి దోహదపడేలా రూపొందించబడిన పథకమే ఈ ఉపాధి హామీ పథకం. చర్ల మండలంలోని 26 పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు ఊపందుకున్న నేపథ్యంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ ఉపాధి హామీ పనులకు హాజరై లబ్ధి పొందాలని చర్ల మండలంలోని అన్ని పంచాయతీల ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి హామీ పథకం ఏపీవో ఉర్సు సాంబశివరావు తెలిపారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి సంవత్సరానికి కనీసం వంద రోజులు ఉపాధి పొందే విధంగా రోజుకు కనీస వేతనంగా 307 రూపాయలు సంపాదించుకునే అవకాశాన్ని ప్రభుత్వం అందిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి పనులకు హాజరుకావాలని తెలిపారు. దీనిలో భాగంగా శనివారం సుబ్బంపేట, సత్యనారాయణపురం గ్రామపంచాయతీ లోని గ్రామస్తులను కలిసి ఉపాధి హామీ పనులకు రావాలని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుబ్బంపేట పంచాయతీ కార్యదర్శి సర్వేశ్వర రావు, క్షేత్ర సహాయకుడు తెల్లం నరసింహారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి దయన్నను చూసి బుక్క బట్టి ఏడ్చిన పసునూరి నవీన్

- గుండెకు అద్దుకొని ఓదార్చిన దయాకర్ రావు

**పాలకుర్తి ఏప్రిల్ 19(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ గారి తండ్రి పసునూరి సత్యనారాయణ అనారోగ్యంతో చికిత్స పొందుతూ అకాల మరణం చెందడం బాధాకరమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తిలోని నవీన్ నివాసానికి చేరుకొని సత్యనారాయణ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు పసునూరి నవీన్ గారి తండ్రి పసునూరి సత్యనారాయణ అకాల మరణం కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది ఈ క్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నవీన్ నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు ఎర్రబెల్లి దయన్నను చూసిన వెంటనే పసునూరి నవీన్ భావోద్వేగానికి లోనై బుక్క బట్టి ఏడ్చారు ఈ దృశ్యం అక్కడ ఉన్న వారిని కలచివేసింది.



దయాకర్ రావు నవీన్‌ను గుండెకు అద్దుకొని ఓదార్చుతూ, “అధైర్యపడొద్దు... నేనున్నా నవీన్” అంటూ భరోసా కల్పించారు ఆయన మాటలు నవీన్‌కు కొంత మనోధైర్యాన్ని నింపాయి అనంతరం ఆయన అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోసి తమ గౌరవాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన జిల్లా, మండల మరియు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# ఉరి వేసుకొని యువకుడు మృతి

**బోనకల్,ఏప్రిల్19,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలోని ఓ అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.చోటుచేసుకుంది, వివరాల్లోకి వెళ్తే, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం స్టేషన్ బోనకల్ కు చెందిన గౌర్రెల కాపరి విజయకుమార్ కుమారుడు నల్లబొౌతుల కార్తికేయ(19) శుక్రవారం రాత్రి తన స్నేహితులు ముంగి నాగరాజు,తాటి సైదులు(అలియాస్ )అన్నమయ్య,కొమ్మినేని రాంబాబులతో కలిసి మద్యం సేవించి రాత్రి 11:00 గంటల ప్రాంతంలో వారి వారి ఇళ్లకు వెళ్లిపోవడంతో

మరుసటి రోజు తెల్లవారుజామున 3:00 గంటలకు, వాళ్లు అద్దెకు తీసుకున్న షెడ్డులో (రేకుల షెడ్డు) లో కార్తికేయ ఉరి వేసుకుని మృతుడి నాయనమ్మ పద్మకు కనిపించడంతో,ఆమె వెంటనే కేకలు వేసి,అతని తండ్రి విజయకుమార్,తాత రామరాజు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కిందకు దించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ జరిపి, బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 194 కింద క్రైమ్ నెం. 68/2026 కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నమని ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మధిర హాస్పిటల్ కి తరలించినట్లు ఆయన తెలిపారు.అనంతరం మృతదేహాన్ని శనివారం రాత్రి స్మశాన వాటికలో ఖననం చేశారు.

# ఖబర్దార్ కాంగ్రెస్ కోవర్టుల్లారా ఝాన్సీ రెడ్డి పై విమర్శలు ఆపాలని హెచ్చరిక

**పాలకుర్తి ఏప్రిల్ 19(డిడి 9 వార్త)**



పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉషా అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ నాయకులు తీవ్ర స్థాయిలో స్పందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారిపై కావాలని అసత్య ఆరోపణలు చేయడం సరికాదని మండిపడ్డారు ప్రజలతో మమేకమై నిరంతరం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకురాలిపై దుష్ప్రచారం చేయడం వెనుక స్వార్థ ప్రయోజనాలున్నాయని ఆరోపించారు కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి, స్వలాభం కోసం ఇతర పార్టీలతో చేతులు కలిపి పని చేస్తున్నారని కాకిరాల హరిప్రసాద్, రామసహాయం కిషోర్ రెడ్డి పై తీవ్ర విమర్శలు చేశారు. రాజకీయ ముసుగులో అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో, ఝాన్సీ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కార్యకర్తలను కాపాడుకుంటూ ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు ఇకపై తమ నాయకురాలి గౌరవానికి భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే తగిన విధంగా స్పందిస్తామని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# తొర్రూరులో ఘనంగా శ్రీ రుద్రయాగం–చండియాగం

**పాలకుర్తి ఏప్రిల్ 19(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ కేంద్రంలో లోక కళ్యాణార్థం నిర్వహించిన చతుష్షష్టి కుండాత్మిక శ్రీ రుద్రయాగం సహిత చండియాగం ఘనంగా జరిగింది. ఈ మహాయాగంలో 108 దంపతులు పాల్గొని విశేష భక్తిశ్రద్ధలతో యాగ కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద మంత్రోచ్చారణల మధ్య యాగంలో పాల్గొని దంపతులను ఆశీర్వదిస్తూ వారి కుటుంబాలకు శాంతి సౌఖ్యాలు కలగాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు లోకక్షేమం కోసం నిర్వహించే యాగాలు ఎంతో పవిత్రమైనవని సమాజానికి మేలు చేసే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు చండియాగాన్ని నిర్వహించిన బ్రహ్మశ్రీ కాసోజు సాయినాథాచార్యులను ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు